బీఆర్ఎస్ గెలుపు తథ్యం

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 12: బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపు తథ్యమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయం మౌలాలి ప్రశాంత్‌నగర్‌లోని సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి స్థానిక నాయకులు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో పేదలు ఆర్థికంగా ఎదగడానికి సంక్షేమ పథకాలు అమలు పరిచామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను ఊదరగొట్టారని, గద్దెనెక్కినంకా గ్యారెంటీలను మరిచారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసలురూపం బయటపడిందని అన్నారు. రానున్న ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రశాంత్‌నగర్ కాలనీలో నీటి సరఫరా, సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో విష్ణు, ప్రసాద్, పర్వతాలు, ఎస్ఎస్ సింగ్, జితేందర్ పాల్గొన్నారు.

ప్రశాంతినగర్ సమస్యలు విన్నవించి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి శాలువా కప్పిన నాయకులు

గులాబీ జెండాను ఎగురేద్దాం

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 12: మల్కాజిగిరి గడ్డపై గులాబీ జెండాను ఎగురేయడానికి బీఆర్ఎస్ కార్యకర్తలు కంకణబద్ధులై పనిచేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. వినాయకనగర్ డివిజన్ శ్రీకాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, నేరేడ్‌మెట్ జేజేనగర్‌లోని మహాబోధి ఫంక్షన్‌హాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలు విఫలమైన విషయాన్ని ప్రజలలో తీసుకువెళ్లాలని, మల్కాజిగిరి రైల్వే చక్రబంధం నుంచి విముక్తి పొందాలంటే మల్కాజిగిరి మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు.

కార్యక్రమంలో వినాయకనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బద్దం పుష్పలతా రెడ్డి, బద్దం పరశురాంరెడ్డి, జేఏసీ వెంకన్న, రావుల అంజయ్య, తులసి సురేష్, ఖలీల్, చందు, మేడల మల్లికార్జున్ గౌడ్, బాల కృష్ణ, ఫరీద్, కరీమ్, బద్దం హేమంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అజయ్, పేపర్ శ్రీనివాస్, ఎమ్మార్ శ్రీను, రాంచందర్, అబ్బన్న, సంతోష్, వెంకటాచారి, సుధాకర్ చారి, జోసెఫ్, అరుణ్, అరుంధతి, సత్యలక్ష్మి, శ్రీదేవి పాల్గొన్నారు.

వినాయకనగర్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

బీఆర్ఎస్ పార్టీది.. ప్రజా పక్ష పోరాటం

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి
- అసెంబ్లీ ఎన్నికలో 50,177 మెజారిటీతో గెలిచాం

మల్కాజిగిరి డివిజన్ నాయకుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 12: బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతోందని బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఆర్‌కే నగర్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి డివిజన్ నాయకుల సమీక్ష సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేద బడుగు వర్గాల కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి సంక్షేమ పథకాలు అమలుపరిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. గత ఎన్నికల ప్రచారంలో కల్లబొల్లి మాటలు చెప్పడంతో పాటు ఆరు గ్యారెంటీలను అమలుపరుస్తామని అబద్ధమాడరన్నారు. అయితే, దరఖాస్తు చేసుకున్న వారికి 200 యూనిట్ల విద్యుత్ ఉచిత విద్యుత్ ఇస్తామని, ఇప్పుడు బిల్లులు పంపిస్తున్నారని పేర్కొన్నారు. మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి తర్వాత మల్కాజిగిరి గడప తొక్క లేదన్నారు. ఎంపీ ల్యాండ్ నిధులు మంజూరు చేయలేదని, దీంతో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను నేరవేర్చిందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరిలో 50,177 ఓట్ల మెజారిటీ వచ్చిందని, ఎంపీ ఎలక్షన్‌లో అంతకంటే ఎక్కువ ఓట్లు వేయడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ కుట్రలను తెలియజేయాలని, ఎంపీగా గెలిచి బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మల్కాజిగిరి సీటు గిఫ్ట్‌గా ఇద్దామని ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, జేఏసీ వెంకన్న, ఖలీల్, బాబూరావు, తుపాకుల జనార్దన్, కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, నవీన్, సుధాకర్, కోటేశ్వర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జిట్టా క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2

నేడు ప్రారంభం

హాజరుకానున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

జవహర్‌నగర్, ఏప్రిల్ 12: జిట్టా క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2ను ప్రారంభిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ మేరకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకుడు సోమశేఖర్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభానికి శనివారం హాజరవుతున్నారని పేర్కొన్నారు. యువత క్రీడల్లో నైపుణ్యత చాటి రాష్ట్ర, దేశ స్థాయి పోటీల్లో రాణించాలని తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్‌లో యువత అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని చెప్పారు.

ఆక్యుపంక్చర్ వైద్య

విధానం ఉత్తమం

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 12: అనేక రోగాల బారిన పడుతున్న మానవ శరీరానికి ఉత్తమమైన వైద్యవిధానం ఆక్యుపంక్చర్ అండ్ నేచురోపతి అని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సబితా విజయ్ అన్నారు. శరీరానికి తనకు తానుగా బాగు చేసుకునే శక్తి ఉందని, ఆక్యుపంక్చర్ చికిత్స శరీరంలోని శక్తి మార్గాలను ప్రేరేపిస్తుందని చెప్పారు. మనిషి జీవనశైలిని మార్చుకుంటున్న తరుణంలో అనేక శారీరక సమస్యలు ఎదురవుతున్నాయ్యారు. సత్వరమే రిలీఫ్ కోసం చిన్న చిన్న జబ్బులకే ఆసుపత్రులకు పరిగెత్తి వైద్య ఖర్చులను పెంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఎటువంటి మందులు వాడకుండా జబ్బులను తగ్గించేందుకు ఆక్యుపంక్చర్ వైద్య విధానం ఉత్తమ మార్గమని సూచించారు. ఈ కార్యక్రమంలో కె. కృష్ణారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు నాగేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు సాయిబాబా ఆలయ కమిటీ సమావేశం

ఉప్పల్, ఏప్రిల్ 12: ఉప్పల్ ధర్మపురి కాలనీ షిరిడి సాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలోని సాయిబాబా ఆలయ కమిటీ సమావేశం శనివారం నిర్వహించనున్నారు. ఈమేరకు ఆలయ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా పలు అంశాలు, కార్యక్రమాలపై చర్చించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

రాష్ట్రపతి నిలయం సందర్శన



రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విగ్రహం వద్ద విద్యార్థులు

మేడ్చల్, ఏప్రిల్ 12: గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు శుక్రవారం ఎన్ఎస్ఎస్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి మాట్లాడుతూ భావి జీవితంలో సమాజంపై అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ఎన్ఎస్ఎస్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రక్తదానం, పారిశుద్ధ్యం, హరితహారం లాంటి కార్యక్రమాలతో పాటు గ్రామాల సందర్శన, గ్రామీణుల స్థితిగతులపై అధ్యయనం చేయిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అసం రాజేశం ఆధ్వర్యంలో తరలివెళ్లగా, డైరెక్టర్ సరోజా రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, పీఆర్వో రవి సుధాకర్ సందర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఉధృతంగా ఎన్నికల ప్రచారం

మాజీ మంత్రి హరీశ్ రావును కలిసిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భార్య రజిని

మల్కాజిగిరి, ఏప్రిల్ 12: మల్కాజిగిరి ఎంపీ ఎన్నికలో ఉధృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని రాగిడి రజిని అన్నారు. నానక్‌రాంగూడలో మాజీ మంత్రి హరీశ్ రావును కలిసిన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భార్య రాగిడి రజిని ఎన్నికల ప్రచార సరళిపై శుక్రవారం వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా రాగిడి రజిని మాట్లాడుతూ, రానున్న ఎంపీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ మధ్యనే ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ అభ్యర్థులు నాన్ లోకలని ప్రజలు అంటున్నారని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లోకల్ అన్ని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలో మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్‌లో బీఆర్ఎస్ పార్టీకి మూడున్నర లక్షల మెజారిటీ వచ్చిందని, రానున్న ఎంపీ ఎన్నికలో అంతకంటే ఎక్కువ మెజారిటీ సాధిస్తామన్నారు. ఏడు నియోజక వర్గాలలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సమన్వయంతో గెలుపు కోసం కృషి చేస్తున్నారని అన్నారు.

ప్రజా ఆశీర్వాద సభను విజయ వంతం చేయాలి

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, ఏప్రిల్12: చేవెళ్లలో తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభకు మహేశ్వరం నియోజక వర్గం నుంచి భారీగా తరలి రావాలని మహేశ్వరం నియోజక వర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. చేవెళ్ల పార్ల మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త కంకణ బద్ధులై తరలి రావాలన్నారు. ప్రజా ఆశీర్వాద సభ సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ముఖ్య మంత్రి చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి డివిజన్, వార్డుల నుంచి బీఆర్ఎస్ అ నుబంధ సం ఘాలు, ప్రజా ప్ర తి నిధులు, విద్యా ర్థి సం ఘాలు, మహిళా విభాగం, కార్మిక విభాగం, యువజన విభాగాల నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. మధ్యాహ్నం రెండు గంటలకు సభ ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు.

శాలువా కప్పి: సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా సాయన్న కూతురు నివేదితను బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా శుక్రవారం బోయిన్‌పల్లిలోని మర్రి క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డిని కలిసి శాలువా కప్పి పూలబొకే అందజేశారు. అనంతరం త్వరలో జరగబోయే కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరారు. – కంటోన్మెంట్

ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితకు అండగా ఉంటాం

కార్ఖానాలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితను కలిసి మద్దతు తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

కంటోన్మెంట్, ఏప్రిల్ 12: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితకు పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. పలు వార్డులకు చెందిన నాయకులు ఆమెను కలిసి మద్దతు ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం పలు వార్డులకు చెందిన బీఆర్ఎస్ నేతలు కార్ఖానాలోని ఆమె క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితతో సమావేశమయ్యారు. ఉప ఎన్నికల్లో గులాబీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సాయన్న కుటుంబానికి అండగా ఉండేందుకు యావత్ కంటోన్మెంట్ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

నివేదితను కలిసిన వారిలో సీనియర్ నాయకులు రవికుమార్, రవి, హేమంత్, ఉదయ్, ఉమేశ్, దీనానాథ్ యాదవ్, మురళీ యాదవ్, ఆనంద్, పెంట శ్రీహరి, భాస్కర్ ముదిరాజ్, రాజు, శత్రు ఘ్న మధు, దర్శన్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

వాటర్ డ్రైన్ పైపులైను పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

మల్లాపూర్, ఏప్రిల్ 12: మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో ఎలాంటి సమస్యలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ జె.ప్రభుదాస్ అన్నారు. ఆయన డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌లో జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైపులైను పనులను శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జరుగుతున్నటువంటి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సదరు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు ఉల్లెం బాల్‌రాజ్, శేఖర్ గౌడ్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా విజయలక్ష్మి

బడంగ్‌పేట, ఏప్రిల్12: మహేశ్వరం నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా విజయలక్ష్మిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. మహేశ్వరం నియోజక వర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం విజయలక్ష్మికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎంపీటీసీగా, మహిళా విభాగంలో క్రియాశీలకంగా పనిచేయడం వలన విజయ లక్ష్మికి పదవి అప్పగించామని, పార్టీ పై నిబద్ధతతో పని చేస్తారని ఆమెకు పేరుందన్నారు. నియోజక వర్గంలో మహిళా విభాగాన్ని పటిష్టం చేయడానికి ఆమెకు పదవి ఇచ్చినట్లు పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి ఎప్పుడు సముచిత స్థానం ఉంటుందన్నారు. అందరూ కష్టపడి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించడానికి కృషి చేయాలన్నారు. విజయ లక్ష్మి మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో మహేశ్వరం నియోజక వర్గం పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా నియమించినందుకు మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డిలకు బీఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ సమావేశం.. గందరగోళం

- రెండు మండలాల్లో భగ్గుమన్న అసంతృప్తి
- పార్టీ పిరాయింపుదారులకే ప్రాధాన్యత
- జీర్ణించుకోని.. అనాదిగా జెండాలు మోసిన పార్టీ నేతలు
- అవాక్కయిన ఎంపీ అభ్యర్థి సునీతారెడ్డి, పలువురు నేతలు



పార్టీ నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నాయకుడు నాగభూషణం

మేడ్చల్, ఏప్రిల్ 12: మేడ్చల్ – మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి గెలుపు కోసం నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం గందరగోళంగా మారింది. పార్టీ నాయకులు, పార్టీ నేతల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. గెలుపు కోసం కార్యకర్తలను కూడగట్టాలనుకుంటే.. ఊహించిన రీతిలో నిరసన వ్యక్తం కావడంతో సునీతారెడ్డితో పాటు పలువురు నేతలు అవాక్కయ్యారు. ఎంపీ అభ్యర్థి సునీతారెడ్డి నియోజకవర్గంలోని కీసర, శామీర్‌పేట, మేడ్చల్, ఘట్‌కేసర్ మండలాల కార్యకర్తల సమావేశాల్లో మాజీ మంత్రి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, సుధీర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి జంగయ్య యాదవ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులతో శుక్రవారం పాల్గొన్నారు. మేడ్చల్, కీసర మండల సమావేశాల్లో పార్టీ నేతలకు చుక్కెదురైంది.

కీసరలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పంబాల రమేశ్ సమావేశానికి సంబంధించి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, పార్టీ సీనియర్ నాయకులకు కనీస మర్యాద లేకపోతే ఎలా? అని మండిపడ్డారు. పలువురు నేతలు సర్ది చెప్పేందుకు ప్రయత్నం చేసినా శాంతించకుండా ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, మేడ్చల్ మండల సమావేశంలో పార్టీ సీనియర్ నేత నాగభూషణం, మేడ్చల్‌కు చెందిన కౌన్సిలర్లను పార్టీలోకి తీసుకునేందుకు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ వసూళ్లకు పాల్పడ్డ వారిని పార్టీలోకి తీసుకుని ప్రాధాన్యతనిస్తున్నారని, పదేళ్లుగా పార్టీ కోసం కష్టపడ్డామని, కేసులు సైతం ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీ జెండాను వదలని తమకు సమావేశానికి సంబంధించి సమాచారం ఇవ్వపోవడం శోచనీయమని ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. పార్టీ సీనియర్ నేతలు కల్పించుకొని, ఈ విషయమై తర్వాత మాట్లాడుదామని సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. రెండు చోట్ల ఎదురైన ఈ పరిణామాలతో పార్టీ నేతలు తలలు పట్టుకున్నారు.

ముగిసిన ఆలయ కమిటీ పదవీ కాలం

శామీర్‌పేట, ఏప్రిల్ 12: శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ పదవీ కాలం ముగిసిందని ఆలయ ఈవో శ్రీనివాస్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. మూడు చింతలపల్లి మండలం కేశవరంలోని శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పదవీ కాలం ముగిసిపోవడంతో అధికారులు నూతన కమిటీ ఎన్నికను త్వరలో నిర్వహించనున్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున నూతన కమిటీ ఏర్పాటు ఎప్పుడు అనే విషయాన్ని లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 12: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని బీజేపీ మెట్టుగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆర్కోట్ విజయకుమార్ పిలుపునిచ్చారు. నగరంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతున్నదని చెప్పా రు. యువత దీనిపై దృష్టి సారించాలని కోరారు. తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో సబితా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రెండు రోజుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో పాటు ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించిందన్నారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేందుకు యువతలో ఆసక్తి పెంపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

ఇంటి వద్దకే సీతారాముల తలంబ్రాలు

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 12: భద్రాచలంలో ఈ నెల 17న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ తలంబ్రాలు ఇంటి వద్దకే డెలివరీ చేసేందుకు ఆర్టీసీ లాజిస్ట్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తలంబ్రాలు కావాల్సిన వారు రూ.151 చెల్లించి రశీదును లాజిస్టిక్ కేంద్రాల వద్ద ఈ నెల 18వ తేదీ లోపు బుక్ చేసుకోవాలని అధికారులు తెలిపారు. దిల్‌సుఖ్‌నగర్ డిపో-2లో లాజిస్టిక్ సెంటర్‌లో ఈ మేరకు తలంబ్రాల బుకింగ్ ప్రారంభమైంది. లాజిస్టిక్ సెంటర్ ఏజెంట్ ఆధ్వర్యంలో వినియోగదారుల పేర్లను నమోదు చేసుకుని రశీదును అందజేస్తున్నారు. దిల్‌సుఖ్‌నగర్-2 లాజిస్టిక్ కేంద్రం నుంచి పార్శిళ్లను పికప్, డోర్ డెలివరీ సౌకర్యం కూడా కల్పించినట్లు అధికారులు తెలిపారు.

సికింద్రాబాద్ ఎంపీగా పద్మారావు గౌడ్ గెలవాలి

సికింద్రాబాద్ ఎంపీగా పద్మారావు గౌడ్ గెలవాలని కొమురవెల్లి మల్లన్నకు పూజలు చేసిన అడ్డగుట్ట కార్పొరేటర్, మహిళా నేతలు

కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న అడ్డగుట్ట కార్పొరేటర్, మహిళా నేతలు

సికింద్రాబాద్,ఏప్రిల్ 12: సికింద్రాబాద్ ఎంపీగా పద్మారావుగౌడ్ భారీ ఆధిక్యతతో గెలుపొందాలని కోరుతూ అడ్డగుట్ట మహిళా నేతలు కొమురవెల్లి మల్లన్నకు మొక్కుకున్నారు. శుక్రవారం అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లతో కలిసి కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సికింద్రాబాద్ ఎంపీగా పద్మారావుగౌడ్ భారీ మెజార్టీతో గెలవాలని మొక్కుకున్నట్లు తెలిపారు. మల్లన్నస్వామిని దర్శించుకున్న వారిలో మహిళా నాయకురాళ్లు వసంత, అంజమ్మ, శారద, విమల, విజయ, చిన్న, రజిని, అబ్బమ్మ, మల్లమ్మ, బాలమణి, కనకమ్మ, నర్సమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ, బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ తదితరులు

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 12: మాదిగలను కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ మహాబోధి ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వని కాంగ్రెస్ పార్టీ సోనియా, రాహుల్‌గాంధీలు కూడా మాట తప్పారని అన్నారు. మన బలహీన వర్గాల బిడ్డ ఈటల రాజేందర్‌ను గెలిపించాలని, సికింద్రాబాద్‌లో కిషన్ రెడ్డి, మల్కాజిగిరిలో ఈటల రాజేందర్ గెలుపుకోసం ప్రచారం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.